RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

epaper: https://epaper.mahinewsindia.com

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 23, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- ఆదివారం - 26 - ఏప్రిల్ - 2026

published From : YSR Kadapa. circulated by Kurnool I Anantapuram I Chitoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad and Telangana

# లోక్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

## ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత


విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా పరామర్శ

గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి

గవర్నర్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్ష



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను పరామర్శించిన చంద్రబాబు, ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, విధులకు హాజరు కావాలని ఆకాంక్షించారు. అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరిన గవర్నర్, చికిత్స అనంతరం కోలుకుని లోక్ భవన్‌కు తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆయన్ను పరామర్శించేందుకు వెళ్లారు. ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక పరామర్శ మాత్రమేనని అధికార వర్గాలు తెలిపాయి.



## ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత.. రంగంలోకి దిగిన చంద్రబాబు!

★ఇబ్బంది పడుతున్న వాహనదారులు, రైతులు

★సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరా అధికారులకు సీఎం ఆదేశం

అమరావతి: రాష్ట్రంలోని ఉమ్మడి గోదావరి, కర్నూలు, నంద్యాల వంటి జిల్లాల్లో పెట్రోల్ బంకులు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించి, కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా.. 2లో

# ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

## మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ

- పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. మిగతా.. 2లో

## జస్టిస్ లీసా గిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లీసా గిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆమె ప్రమాణం చేయనున్నారు.

# శ్రీహరికోటకు విక్రమ్-1 రాకెట్.. జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

## 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యం

➢ ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుంది

➢ రాకెట్‌ను పూర్తిగా హైదరాబాద్‌లోనే రూపొందించి, అభివృద్ధి చేయడం ఎంతో గర్వకారణం




హైదరాబాద్: ప్రముఖ ఏరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మిగతా.. 2లో




### చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ

# వైకాపా విషప్రచారం

- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చినా వైకాపా బుద్ధి మారలేదు
- చదువుకున్న వ్యక్తికి ఆటో కొనిపెడతారట' అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- ఇలా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం"

అమరావతి: ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా ఓ లబ్ధిదారుకు సీఎం చంద్రబాబు ఇచ్చిన




## అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బయటకు వచ్చాం.. రాఘవ్ చద్దా

- కేజ్రీవాల్ విధానాల కారణంగానే బయటకు వచ్చామన్న రాఘవ్ చద్దా
- ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం సరైన మార్గంలో వెళ్లడం లేదని వ్యాఖ్య
- పార్టీ కోసం కష్టపడిన వారు వీడాల్సి వస్తోందన్న రాఘవ్ చద్దా

ఢిల్లీ: తనతో సహా ఏడుగురు ఎంపీలు భయంతో ఆమ్ ఆద్మీ పార్టీని వీడలేదని,




## మండుతున్న ఎండలు.. క్విక్ కామర్స్‌లో వీటిని తెగ ఆర్డర్ చేస్తున్నారట!

దేశవ్యాప్తంగా పెరిగిన ఎండలతో క్విక్ కామర్స్ వేదికల్లో భారీగా ఆర్డర్లు

ఐస్‌క్రీమ్‌లు, కూల్ డ్రింకులు, మామిడి పళ్ల అమ్మకాల్లో రికార్డు వృద్ధి

హైడ్రేషన్ ఉత్పత్తులు, సన్‌స్క్రీన్, ఫ్యాన్ల కోసం ఆన్‌లైన్‌లో వెల్లువెత్తిన ఆర్డర్లు

## కేసీఆర్ పాలనలో భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నా..

### తెలంగాణ ప్రజలు నన్ను క్షమించాలి




హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదని, ఆనాడు పరిపాలించిన కుటుంబంలో తాను భాగస్వామినైనందుకు తెలంగాణ ప్రజలు తనను క్షమించాలని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. సామాజిక తెలంగాణ కోసం అవతలివాడు మనవాడైనా యుద్ధం చేయడానికి పాంచజన్యం పూరిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్,




## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు.. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు

★తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ

★ కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పింది

★ సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైంది

తెలంగాణ: తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా మిగతా.. 2లో




## కవితవి పిట్టల దొరసాని మాటలు.. బీజేపీనే ఆమెకు రాజకీయ సమాధి కట్టింది: ఎంపీ ధర్మపురి అర్వింద్

కొత్త పార్టీ పెట్టినా కవితకు ఒరిగేది ఏమీ లేదని అర్వింద్ వ్యాఖ్య


బీజేపీ మద్దతు లేకుండానే తెలంగాణ వచ్చిందా అని ప్రశ్న

బీఆర్ఎస్ పాలనలో సామాజిక తెలంగాణ రాలేదన్న అర్వింద్




## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం

### జనగణన తెలంగాణ డైరెక్టర్




- తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# జల సంరక్షణ పనుల్లో వేగం పెంచాలి

## డ్వామా డైరెక్టర్ షణ్ముఖరావు

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25: జిల్లాలో నీటి భద్రతను కల్పించడంతో పాటు భూగర్భ జలాల మట్టాన్ని గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార-జలహారతి' పనుల్లో వేగం పెంచాలని డ్వామా డైరెక్టర్ షణ్ముఖరావు అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూగర్భ జలాల పెంపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో చేపట్టిన సింగుపురం, ఎస్.ఎం.పురం చెరువుల పనులను ఉదాహరణగా చూపుతూ, పనుల నాణ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శివారు భూములకు సైతం సాగునీరు అందేలా కాలువల పునరుద్ధరణ చేపట్టాలని, పనుల పర్యవేక్షణలో ఏపీ-ప్రిమ్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో జల వనరుల శాఖ, ఉపాధి హామీ, భూగర్భ జలాల శాఖల అధికారులతో డైరెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల పురోగతిని సమీక్షిస్తూ, గ్రామాల్లో ఉన్న పాత చెరువులు, కుంటల పూడికతీతతో పాటు జంగిల్ క్లియరెన్స్ పనులను వర్షాకాలం ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నీటి వృథాను అరికట్టేందుకు కాలువలను పటిష్టం చేయాలని, వీబీ రామ్ జీ పథకాన్ని ఈ పనులకు అనుసంధానించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో డ్వామా పీడీ లవరాజు, జల వనరుల శాఖ ఈ ఎస్ ఈ సుధాకర్ రావు, భూగర్భ జల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు.. బాలికల భవిష్యత్తుకు శాపాలు




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25: ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల వారు తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడమే కాకుండా, వారి భవిష్యత్తు అంధకారమవుతుందని, బాల్య వివాహాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు పిలుపునిచ్చారు. శనివారం సింగుపురంలో బాల్య వివాహాలు, చిన్న వయసులో గర్భధారణ వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన కొన్ని సామాజిక వర్గాల్లో ఇప్పటికీ ఇలాంటి వివాహాలు జరుగుతుండటం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహించాలని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేసి వారి ఆరోగ్యాన్ని పాడు చేయవద్దని హరిబాబు సూచించారు. బాల్య వివాహాల వల్ల గర్భధారణ సమయంలో ప్రాణాపాయ పరిస్థితులు ఎదురవుతాయని, పుట్టబోయే పిల్లలు కూడా అనారోగ్యంతో జన్మించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బాల్య వివాహాల సమాచారం తెలిస్తే వెంటనే 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని కోరారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పిల్లల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజాం మేజిస్ట్రేట్ కె. నైమిష, డీసీపీఓ కె. రమణ, కేశవరావుపేట ఎంపీటీసీ పి. భాస్కర్ రావు, చీఫ్ ఎల్ఏడీసీ, ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మెగా ఉద్యోగ మేళా కు మంచి స్పందన




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25 : రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక నరసన్నపేట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ మెగా జాబ్ మేళాకి 13 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. దీనిలో 227 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 106 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధి గా విచ్చేసిన శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ జాబ్ మేళా కి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని, గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరుగుతూ ఉదోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యం లో కంపెనీలే మనవద్దకు వచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి లత మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్నటువంటి కార్యక్రమాలను మరియు యువతలో ఉండాల్సిన నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఈ జాబ్ మేళా కి హాజరైనటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈరోజు ఉద్యోగ అవకాశాన్ని పొందాలని కోరారు. అదేవిధంగా జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్ మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా సరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకావాలని కోరారు, ముందు ఉద్యోగం చేరి తర్వాత ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డా.పి లత, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, మరియు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా "జలధార--జలహారతి" కార్యక్రమం నిర్వహణ

## డ్వామా డైరెక్టర్ షణ్ముఖరావు



శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25: నీటి భద్రత, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం "జలధార--జలహారతి" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డ్వామా డైరెక్టర్ షణ్ముఖరావు అన్నారు. జలధార - జలహారతి కార్యక్రమం లో భాగంగా శనివారం శ్రీకాకుళం రూరల్ సింగుపురం గ్రామం, ఎచ్చెర్ల మండలం ఎస్.యం. పురం గ్రామంలో చెరువులలో జరుగుతున్న పనులతో పాటు లోటుపాట్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పాత చెరువులు, కుంటలు, వాటికి అనుసంధానమైన కాలువలు, వంకలు తదితర జల వనరులను పూడికతీత చేయడం, జంగిల్ క్లియరెన్స్ నిర్వహించడం ద్వారా నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించడం వంటి పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ చర్యల ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా చెరువుల్లో నిల్వచేసి, భూగర్భ జలాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. చెరువుల ఆధునీకరణ ద్వారా శివారు భూములకు కూడా సాగునీరు అందేలా చర్యలు తీసుకుకోవాలన్నారు. నీటి నిలువ సామర్థ్యం ఉన్న ఈ చెరువుల్లో నీటి వృథా కాకుండా కాలువలను పటిష్టం చేయాలని అధికారులకు ఆదేంచారు. గ్రామాల్లో వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నీటి ప్రవాహ దిశలు, నీరు ఎక్కువగా చేరే ప్రాంతాలు వంటి విషయాల్లో గ్రామ పెద్దలకు ఉన్న అనుభవాన్ని వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం వర్షాకాలానికి ముందే అన్ని పనులను పూర్తి చేసి చెరువులు, కుంటలు నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల నిర్వహణ లో వీబీ రామ్ జీ పథకాన్ని అనుసంధానం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ లవరాజు, ఏపిడి కె. లోకేశ్వరరావు, ఏ పి ఓ సీతారామ్, తదితరులు పాల్గొన్నారు.

# 26న సెన్సస్ 5 కె రన్

గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : జనాభా గణనపై ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఈ నెల 26వ తేదీన "సెన్సస్ 5 కె రన్" నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం సమావేశం నిర్వహించారు. సెన్సస్ 5 కె రన్ ఆదివారం ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభం అవుతుందని తెలిపారు. స్వీయ గణన సదుపాయంలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యమై వాస్తవ వివరాలు పొందుపరచుటకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు స్వీయ గణన అందుబాటులో ఉంటుందన్నారు. స్వీయ గణన ద్వారా సమర్పించిన వివరాలను సంబంధిత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ధృవీకరిస్తారని స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2027 జనాభా గణన (సెన్సస్-2027) రెండు దశల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి దశగా ఇండ్ల జాబితా మరియు గృహ గణన నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో ప్రతి ఇంటి వివరాలు, గృహ పరిస్థితులపై సమాచారం సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ 5 కే రన్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# హెల్మెట్ భారం కాదు - బాధ్యత

## అభయ తోలి గ్రామానికి ప్రత్యేక సహాయం అందిస్తాం

శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25 : హెల్మెట్ ధరించడం భారం కాదు, ప్రతి వాహనదారుడి బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడాలంటే హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం "అభయం" పేరిట హెల్మెట్ ధారణపై అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించి, స్వయంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ రామలక్ష్మణ కూడలి నుండి సూర్యమహల్ జంక్షన్ మీదుగా అరసవెల్లి జంక్షన్ వరకు కొనసాగింది. అనంతరం "అభయం -- హెల్మెట్ బ్యాంక్"ను ప్రారంభించి, పోస్టర్, అభయం యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి హెల్మెట్ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో అధిక శాతం ద్విచక్ర వాహనదారులేనని పేర్కొన్నారు. లక్షల రూపాయల విలువైన వాహనాలు కొనుగోలు చేసే వారు తక్కువ ధరలో లభించే హెల్మెట్ కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చూపకూడదని తెలిపారు. హెల్మెట్ ధరించడం అలవాటుగా చేసుకొని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, శ్రీకాకుళం నగరాన్ని సురక్షిత నగరంగా తీర్చిదిద్దడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయికి విస్తరించి అవగాహన పెంపొందిస్తామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించే గ్రామాలను "అభయ గ్రామాలు"గా గుర్తించి, ఆయా గ్రామాలకు ప్రత్యేక సహాయం అందిస్తామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే అతివేగం, ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులే ( 62 శాతం)ఎక్కువగా ఉన్నారని తెలిపారు. తలకు గాయాలు తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తాయని, హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని అన్నారు.శ్రీకాకుళంలో సుమారు రెండు లక్షల వాహనాలు ఉన్నప్పటికీ, వాటిలో సుమారు 5 శాతం మంది హెల్మెట్‌ను వినియోగించడం గుర్తించామని తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా చేయాలనే ఉద్దేశంతో "హెల్మెట్ బ్యాంక్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. హెల్మెట్ బ్యాంక్ ద్వారా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి తాత్కాలికంగా హెల్మెట్ అందజేసి, వారి వివరాలు నమోదు చేసి, వారు స్వయంగా హెల్మెట్ కొనుగోలు చేసిన తరువాత నిర్దిష్ట కాలంలో తిరిగి అందజేయించే విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. బ్యాంకులో వడ్డీ లేకుండా నగదు అందించే విధానంలా, హెల్మెట్ బ్యాంక్ ద్వారా తాత్కాలికంగా హెల్మెట్‌ను అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని శ్రీకాకుళం సబ్‌డివిజన్ పరిధిలోని మిల్లు జంక్షన్, డే ఒ నైట్ ప్రాంతం, బలగ ప్రాంతాల్లో తొలి దశలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.గ్రామ స్థాయిలో కూడా ద్విచక్ర వాహనాల వివరాలను సేకరించి, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించి, పూర్తిగా హెల్మెట్ వినియోగం ఉన్న గ్రామాలను "అభయం గ్రామాలు"గా గుర్తించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి పెట్రోల్ బంకుల్లో ఇంధనం ఇవ్వకుండా చర్యలు తీసుకునే దిశగా కూడా ప్రణాళికలు ఉన్నాయని పేర్కొన్నారు.పట్టణ ప్రాంతాలు మరియు జాతీయ రహదారులపై ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణాపాయం ఎక్కువగా ఉంటుందని, కాబట్టి హెల్మెట్ ధరిస్తే ప్రాణనష్టం నుంచి తప్పించుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్పీ తెలిపారు. అందువల్ల ప్రతి వాహనదారుడు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా బాధ్యతతో హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, హెల్మెట్ ధరించి కుటుంబ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం అభయం రోడ్డు భద్రత హెల్మెట్ అవగాహన ప్రతిజ్ఞ చేయించి, హెల్మెట్లను డొనేట్ చేసిన పలువురిని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఏ . విజయ సారథి,డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, ట్రాన్స్పోర్ట్ అధికారి గంగాధర్, డా.సింధూర,పోలీసు అధికారులు,సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు, మాదక ద్రవ్యాలను పారద్రోలాలి



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : జిల్లాలో మత్తు, మాదక ద్రవ్యాలను పారద్రోలాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. ఇందుకు గట్టి నిఘా అవసరమని పేర్కొన్నారు. మత్తు, మాదక ద్రవ్యాలు నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు, మాదక ద్రవ్యాల మత్తులో పడి యువత నిర్వీర్యం కారాదన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో స్పష్టమైన అవగాహన కలిగించి వారి బంగారు భవితకు బాటలు వేయాలని సూచించారు. అన్ని విద్యా సంస్థలు, వసతి వద్ద గట్టి నిఘా పెట్టాలని ఆదేశించారు. విద్యా సంస్థలలో ఈగల్ టీమ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణకు అవసరమగు కార్యక్రమాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యా సంస్థలకు ఐదు వందల మీటర్ల వ్యాప్తిలో మత్తు, మాదక ద్రవ్యాలు, పొగాకు సంబంధిత ఉత్పత్తుల విక్రయాలు ఉంటే గుర్తించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. విద్యా సంస్థలు, వసతి గృహాలు వద్ద అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. హాట్ స్పాట్ లుగా గుర్తించిన ప్రదేశాల్లో డ్రోన్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం, అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మత్తు, మాదక ద్రవ్యాల ప్రభావం గల ప్రాంతాల్లో సి.సి టివిల ఏర్పాటుకు జాబితాను సమర్పించాలన్నారు. మందుల దుకాణాలలో తరచూ తనిఖీలు నిర్వహించాలని స్పష్టం చేశారు. వినియోగించని 92 భవనాలు స్థితిగతుల వివరాలు అందించాలని, వాటిలో ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలు గుర్తించాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేసి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్తు, మాదక ద్రవ్యాల సమాచారంను ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972, మత్తు, మాదక ద్రవ్యాల టోల్ ఫ్రీ నంబర్ 1933 కు తెలియజేయవచ్చని వివరించారు. అదనపు పోలీస్ సూపరింటెండెంట్ జి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ మత్తు, మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపట్టడం జరుగుతోందని చెప్పారు. జిల్లాలో 2026 సంవత్సరంలో ఇప్పటి వరకు 134 కేసులు నమోదు చేశామని అన్నారు. 610 మంది ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు గుర్తించామని, ఇందులో 157 మంది తరచూ పాల్గొంటున్నట్లు గుర్తించామని వివరించారు. వినియోగించని 92 భవనాలు ఉన్నాయని, వాటిని కొంత మంది అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు గమనించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, ఉప రవాణా కమిషనర్ సీతారామి రెడ్డి, జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం, జిల్లా అబ్కారీ, ఎక్సైజ్ శాఖ అధికారి ఇ.అరుణ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా అటవీ అధికారి హిమ శైలజ, మానసిక వైద్య నిపుణులు డా.కిరణ్, డా.పరాక్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులు ప్రారంభం కావాల్సిందే... దశ మారాల్సిందే



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : జిల్లాలో గృహ నిర్మాణ పనులు ప్రారంభం కావాలని, ప్రతీ గృహ నిర్మాణ పనులు దశ మారాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. గృహ నిర్మాణంపై కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణ ఇంజనీర్లు, గుత్తేదారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తేదారులు వారికి గతంలో జరిగిన చెల్లింపుల మేరకు పనులు తక్షణం పూర్తి చేసి తదుపరి దశకు తీసుకురావాలని ఆదేశించారు. లబ్ధిదారులు నుండి గుత్తేదారులకు నిధుల అందించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ ఇంజనీర్లదేనని అన్నారు. గృహ నిర్మాణ ఇంజనీర్లు నిర్మాణ ప్రదేశాలకు వెళ్ళి తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. గుత్తేదారులకు చెల్లించాల్సిన నిధుల వివరాలు అందించాలని ఆదేశించారు. ప్రతి గృహ నిర్మాణ లే అవుట్ లో ఉన్న సదుపాయాలు వివరాలను సమర్పించాలని అన్నారు. పనులు ప్రారంభించి ప్రగతిలోకి తీసుకురావాలని అన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడ్ల భాస్కర్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ సత్యనారాయణ, డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్యం

## - పీఎం రాహత్ పథకం




గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : పీఎం రాహత్ పథకం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పీఎం రాహత్ పథకం క్రింద ప్రతి బాధితునికి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు చికిత్స ఖర్చును, ప్రమాదం జరిగిన తేదీ నుండి గరిష్టంగా 7 రోజుల వరకు అందించడం జరుగుతుందని తెలిపారు. మోటార్ వాహనాల వల్ల జరిగిన అన్ని రోడ్డు ప్రమాదాలకు ఇది వర్తిస్తుందన్నారు. ప్రతి బాధితునికి ప్రాణాపాయం లేని పరిస్థితుల్లో 24 గంటల వరకు, ప్రాణాపాయం ఉన్న పరిస్థితుల్లో 48 గంటల వరకు స్థిరీకరణ చికిత్స ను గుర్తించిన ఆసుపత్రుల్లో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని రెండు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ఈ దర్(ఎలక్ట్రానిక్ డీటైల్ యాక్సిడెంట్ రిపోర్ట్) -- పోలీసుల కోసం., టీఎంఎస్ 2.0 (ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) -- ఆసుపత్రుల కోసం - సమ్మేళనం ద్వారా అమలు చేయడం జరుగుతుందని చెప్పారు. ఆసుపత్రులకు చెల్లింపులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ (ఎంవీఏఎఫ్) ద్వారా జరుగుతాయని తెలిపారు. 112 - అత్యవసర సేవల వ్యవస్థ (ఈఆర్ఎస్ఎస్)తో అనుసంధానం ద్వారా, బాధితుడు లేదా సహాయకుడు (గుడ్ సమారిటన్ -- రహ్ -వీర్) సమీప ఆసుపత్రి వివరాలు, అంబులెన్స్ సేవలు పొందవచ్చన్నారు. ఈ పథకం మొత్తం ప్రక్రియ---ప్రమాదం నమోదు నుండి చికిత్స, ధృవీకరణ, క్లెయిమ్ ప్రాసెసింగ్ మరియు చెల్లింపుల వరకు---డిజిటల్ విధానంలో జరుగుతుందని వివరించారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ (డీఆర్ఎస్సీ) పర్యవేక్షణ బాధ్యత వహిస్తుందన్నారు. ఈ పథకం ప్రధాన లక్ష్యం రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్ సమయంలో సమయానికి మరియు నిరంతర వైద్య సేవలు అందుటకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఎన్.టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ పాల్గొన్నారు.

# 28 నుండి కేంద్ర గ్రంధాలయంలో విజ్ఞాన శిబిరాలు



గుంటూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : గుంటూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 28 నుండి జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనా దేవి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 98 శాఖా గ్రంథాలయాలలో కూడ వేసవి విజ్ఞాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాల బాలబాలికలు విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పుస్తక పఠనం అలవాటు పెంపొందించుటకు పుస్తక పఠనా కార్యక్రమం, నైతిక విలువలు, కథా వాచనము, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయుట, కమ్యూనికేషన్ స్కిల్స్, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో మాట్లాడుట మెరుగుపరచుట, చిత్రలేఖను, హస్త కళలు చెస్, క్యారం పోటీలు వ్యాసరచన, డిబేట్ పోటీలు క్విజ్ సైన్స్ ప్రోగ్రామ్స్ పర్యావరణ ఆరోగ్య పరిశుభ్రత, సామాజిక సేవ, కార్టూన్, డ్రాయింగ్ తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. సాంస్కృతి కార్యక్రమాలు సైతం నిర్వహిస్తామని అన్నారు. ఇందులో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిస్తే ప్రోత్సాహ బహుమతులు అందజేస్తామని అన్నారు. తల్లిదండ్రులు ఈ విజ్ఞాన శిబిరాలకు తమ పిల్లలు హాజరయ్యే విధంగా ప్రోత్సహించి, వారి మనోవికాసానికి దోహదం కావాలని విజ్ఞప్తి చేశారు.

# 27 నుంచి శ్రీ కేశవస్వామివారి కల్యాణోత్సవాలు- విస్తృత ఏర్పాట్లు



తాళ్లరేవు (మహి న్యూస్ ) ఏప్రిల్ 25: చరిత్ర ప్రసిద్ధిగాంచిన తాళ్లరేవు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కేశవస్వామివారి కల్యాణోత్సవాలు ఈ నెల 27వ తేదీ సోమవారం నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ యర్రా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కేశవపురం గ్రామంలోని ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 27వ తేదీ సోమవారం ఉదయం 4 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్లకు ఉషఃకాల ప్రభాతసేవ, ప్రత్యేక అభిషేకాలు, 7 గంటలక గ్రామోత్సవం, సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ. ధ్వజారోహణం. రాత్రి 8 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణం జరుగుతుందన్నారు. అలాగే 28న సాయంత్రం 4 గంటలకు కొతాయి. ఉత్సవం, 29న సాయంత్రం 4 గంటలకు సదస్యం, 30న సాయంత్రం 5 గంటలకు గ్రామసేవ, 01వ తేదీ ఉదయం పూర్ణాహుతి, చక్రస్నానం. సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం, 02వ తేదీ రాత్రి 8 గంటలకు పుష్పోత్సవం. 3వ తేదీ ఉదయం 11 గంటల నుంచి అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ గాదిరాజు సత్యన్నారాయణరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షణలో ఆయా కార్యక్రమాలు జరుగుతాయని ఈఓ తెలియజేసారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com
ఆదివారం - 26 - ఏప్రిల్ - 2026

## రీ-సర్వే వేగవంతానికి కలెక్టర్ ఆదేశాలు

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 25:- జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆర్డీఓలు, తహసీల్దారులు, సర్వేయర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రీ-సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, భూ సేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం ద్వారా అధునాతన సాంకేతికతను వినియోగించి రైతులకు స్పష్టమైన భూ హక్కులు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియతో భూ కబ్జాలకు పూర్తిగా అడ్డుకట్ట పడుతుందని, ఒకరి భూమి మరొకరి పేరుకు మారే అవకాశాలు ఉండవని స్పష్టం చేశారు. గతంలో చోటుచేసుకున్న భూ వివాదాలు, కబ్జాలకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. నంద్యాల జిల్లాలో మార్చి 2027 నాటికి అన్ని గ్రామాల్లో రీ-సర్వే చేయాలని ముఖ్యమంత్రివర్యులు ఆదేశించినట్లు వెల్లడించారు. జిల్లాలో మొత్తం 449 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటివరకు 263 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. పూర్తి చేసిన గ్రామాలలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐదవ విడతలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి 30 గ్రామాల్లో రీ-సర్వే ప్రారంభించామని, ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. రీ-సర్వే గడువులోగా పూర్తి కావాలంటే సర్వే బృందాలు ముందస్తుగా గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాలిడేషన్, స్టోన్ ప్లాంటేషన్ వంటి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతుల భాగస్వామ్యం లేకుండా ఎట్టి పరిస్థితుల్లో రీ-సర్వే చేయకూడదని, ప్రతి రైతు భూమి రీ-సర్వే పూర్తి కావాలంటే సంబంధిత రైతు ముందస్తుగా ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుందని వివరించారు. అలాగే, ఎక్కడా పట్టా భూములు 22-ఏ కింద చేర్చకూడదని, అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులకు పలు అంశాలపై సమగ్రంగా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ల్యాండ్ అండ్ సర్వే ఏడి శ్రీరామ మోహన్, ఆర్డీఓలు, తహసీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ లో కర్నూలు జిల్లాకు అవార్డులు రావాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25: స్వచ్ఛ సర్వేక్షణ్ లో గత ఏడాది వచ్చిన ర్యాంక్ కంటే ఈసారి మెరుగైన ఫలితాలు సాధించి, ఖచ్చితంగా జిల్లాకు అవార్డులు రావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో 'స్వచ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణ, సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో నిర్దేశించిన 10 ఇండికేటర్ లలో భాగంగా విజిబుల్ క్లీన్లినెస్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్, పారిశుధ్య సౌకర్యాలు , వాటర్ మేనేజ్మెంట్, ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ తదితర పనులు నిర్వహణ సక్రమంగా చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. జూన్ నాటికి వీధులు, ఖాళీ ప్రదేశాలు, పార్కులు అన్నీ మొక్కలతో నిండిపోవాలన్నారు. అదే విధంగా మెయింటెనెన్స్ ఖచ్చితంగా ఉండాలన్నారు. తాగునీటికి సంబంధించి ఎంతవరకు వీలైతే అంతవరకు రిపేర్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించాను. అలాగే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మరియు పారిశుధ్యం (శానిటేషన్) పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొన్ని అన్న క్యాంటీన్లలో లైటింగ్, నీటి సౌకర్యం మరియు డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలన్నారు. బహిరంగ మూత్ర విసర్జన చేసే ప్రాంతాలను గుర్తించి, అక్కడ మొక్కలు నాటడం, పెయింటింగ్ వేయడం మరియు లైటింగ్ ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. తద్వారా అక్కడ ఎవరూ మూత్ర విసర్జన చేయరన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా అన్ని టాయిలెట్లను జియో-ట్యాగ్ చేయాలని, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలన్నారు. పాత వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఒప్పందం ప్రకారం జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి వారం తనిఖీకి వస్తారని, కాబట్టి శుద్ధి చేసే పనుల్లో వేగం పెంచాలన్నారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, గూడూరు మున్సిపల్ కమిషనర్, కర్నూలు అదనపు మున్సిపల్ కమిషనర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

చిత్తూరు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

### ఈనెల 27వ తేదీన సోమవారం, నగిరి నియోజకవర్గ పరిధిలోని, నింద్ర

మండలం ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నింద్ర ఎంపీడీఓ కార్యాలయంలోని ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## థలసేమియా బాధితులకు 'హెచ్ఎల్ఏ' పరీక్షలు




శ్రీకాకుళం, మహి న్యూస్, ఏప్రిల్ 25: స్థానిక రెడ్ క్రాస్ థలసేమియా సెంటర్లో బాధితులకు శాశ్వత ఆరోగ్య పరిష్కారం చూపే దిశగా 'హెచ్ఎల్ఏ' టైపింగ్ పరీక్షలు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన సంకల్ప ఇండియా ఫౌండేషన్ సౌజన్యంతో 42 కుటుంబాలకు చెందిన 160 మందికి ఈ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ, బాధితుల కణజాలం వారి కుటుంబ సభ్యులతో సరిపోలితే ఎముక మజ్జ మార్పిడి ద్వారా వారికి పునర్జన్మ లభిస్తుందని తెలిపారు. సంకల్ప ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ పుష్ప.హెచ్ మాట్లాడుతూ, ఈ చికిత్స తర్వాత పిల్లలకు రక్తమార్పిడి అవసరం ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు కనుగుల దుర్గ శ్రీనివాసరావు, పి. వైకుంఠరావు, నిక్కు అప్పన్న, ఎం. కళ్యాణ్ చక్రవర్తి, బి. చిన్నమయరావు, ప్రతినిధులు కె. సత్యనారాయణ, జి. రమణ, పి. చైతన్య కుమార్, బి. సతీష్ కుమార్, సంకల్ప ఫౌండేషన్ ప్రతినిధులు కె. అనురాధ, ఏ. గీత, సాంకేతిక సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



# అధికారం శాశ్వతం కాదు.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిది...

## దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం వైసీపీ నాయకులు




పులివెందుల మహి న్యూస్ ఏప్రిల్ 25: తెలుగుదేశం నాయకులు దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం అని, ఎంపీ హుందాగా నీటి సమస్య గురించి ,రైతుల గురించి మాట్లాడితే దానికి ప్రతి స్పందనగా బీటెక్ రవి వ్యక్తిగతంగా ఎంపీ ని విమర్శించి , వివాదాస్ప ద వ్యాఖ్యలు చేస్తూ రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదు అని వైకాపా నాయకులు రమేష్, సుదర్శన్, ఈశ్వరయ్య, కార్తీక్, విజయ్, ఖలంధర్ లు హెచ్చరించారు. స్థానిక జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఎంపీ అవినాష్ రెడ్డి ప్రభుత్వాన్ని,అధికారులను ప్రశ్నిస్తే బీటెక్ రవి వ్యక్తిగతంగా దూషించడం తగునా అని వారు ప్రశ్నించారు. అంతకుమించి మా పార్టీ నాయకులు కూడా మాట్లాడగలరు కానీ మా వైయస్ జగన్మో హన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలు మాకు నేర్పిన సంస్కారం మాకు అడ్డువస్తోందన్నారు. మీ నాయకుడు శ్రీ రామచంద్రుడో లేక సొంత అన్న దమ్ములైన పాండవులను మోసం చేసిన దుర్యోధ నుడో మరికొంత కాలానికి మీకే తెలుస్తుందన్నారు . మాట తప్పని, మడమ తిప్పని, నీతివంతమైన పరిపాలన అలనాటి శ్రీ రామ చంద్రుడి లక్షణాలైతే, అధికారం కోసం అబద్ధాలు చెప్తూ ప్రజలని మభ్య పెడుతూ, అక్రమ సంపాదన కోసం జూదం,బెట్టింగ్, ఇసుక మాఫియా లాంటి అడ్డదారులు తొక్కుతూ, వాటిని కాపలా కాసే వారికి గన్ మెన్ లను ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే దుశ్శాసుడిని శ్రీరామచంద్రుడిగా పోల్చడం హాస్యాస్పదం గా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీరామారావు సొంత రక్తం పంచుకు పుట్టిన జూనియర్ ఎన్టీఆర్ ను మీ పార్టీ ఎమ్మెల్యే అమ్మ నా బూతులు తిట్టినప్పుడు నీ రోమాలు నిక్కబొడు చుకోలేదా అని తెలుగుదేశం నాయకులను ప్రశ్నించారు.ప్రెస్ మీట్ లో హుందాగా మాట్లాడాల నే ఇంగిత జ్ఞానం కూడా లేని సంస్కార హీనులతో, వైయస్ కుటుంబం కాలి గోటి మట్టికి కూడా సరితూగని వారి కి ఇంతకంటే ఏమి సమాధానం చెప్పగలమన్నారు.అధికారం అనేది శాశ్వతం కాదు అని కర్మ సిద్ధాంతం అనేది ఒక్కటి ఉంటుంది అని ఈ రోజు మాట్లాడిన ప్రతి పదానికి సమాధానం చెప్పే రోజు వస్తుంది అని , ఈ విషయాలన్నీ గుర్తు పెట్టుకొని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడటం నేర్చుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18వ కళాశాల వార్షికోత్సవ దినోత్సవం - ఫేర్‌వెల్ డే అట్టహాసంగా నిర్వహణ



మైదుకూరు మహీన్యూస్ ఏప్రిల్ 25.: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు నందు శనివారం, అనగా 25 ఏప్రిల్ 2026 న, 18వ కళాశాల వార్షికోత్సవ దినోత్సవం మరియు ఫేర్‌వెల్ డే కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ వేడుకను కళాశాల ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులు, తమ సీనియర్లైన తృతీయ సంవత్సర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఫేర్‌వెల్ కార్యక్రమంతో పాటు వార్షికోత్సవాన్ని సమన్వయంతో నిర్వహించడం విశేషంగా నిలిచింది. కళాశాల అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ, 2008 సంవత్సరంలో ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాలలో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, నేడు ఐదు ఎకరాల విశాల ప్రాంగణంలో, పచ్చని చెట్ల మధ్య శాంతినికేతన్‌ను తలపించే ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన కొనసాగిస్తోందని తెలిపారు. విశాలమైన ఆట స్థలం, ఆధునిక ప్రయోగశాలలు వంటి సదుపాయాలతో విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తూ, డిగ్రీతో పాటు ఉద్యోగ అవకాశాలను అందించే జాబ్ మేళాలు నిర్వహించడం ఈ కళాశాల ప్రత్యేకతగా నిలిచింది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకున్న పూర్వ విద్యార్థులలో సువర్ణ ఇటీవల జరిగిన డీఎస్సీలో తెలుగు అధ్యాపకురాలిగా ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. అలాగే




అనేక మంది విద్యార్థులు గ్రూప్-1, గ్రూప్-2, ఉపాధ్యాయ మరియు లెక్చరర్ వృత్తుల్లో వివిధ ప్రదేశాల్లో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని, జూనియర్ విద్యార్థులు కూడా కృషి చేసి కళాశాలకు మంచి ఫలితాలు, ర్యాంకులు తీసుకురావాలని సూచించారు. గతంలో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించిన సుజిత, ఆయేషా, స్వరూపాలు వంటి విద్యార్థులను గుర్తుచేసి, వారికి నగదు బహుమతులతో పాటు ఎమ్మెల్యే చేత సత్కారం జరిగినట్లు వివరించారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో జన విజ్ఞాన వేదిక నిర్వహించిన వక్తృత్వ పోటీలలో చంద్రిక పాల్గొని కళాశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లినట్లు, అలాగే విద్యార్థి నవీన్ జాతీయ సమైక్యతా శిబిరం మరియు ప్రీ-రిపబ్లిక్ డే కార్యక్రమాలలో పాల్గొని కళాశాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో ఎన్ఎస్ఎస్ యూనివర్సిటీ స్థాయిలో అవార్డు సాధించడం కళాశాల గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకుడు డాక్టర్ పి. వి. కృష్ణారెడ్డి గారు, జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గారి చేతుల మీదుగా రిపబ్లిక్ డే పురస్కారం అందుకోవడం విశేషమని తెలియజేశారు. కళాశాల నిరంతరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, విద్యార్థులు అడ్మిషన్లను పెంచి కళాశాల పురోగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుభాన్ సాహెబ్ గారు మాట్లాడుతూ, ఇతర కళాశాలల్లో లేని అనేక సదుపాయాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరులో అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కోఆర్డినేటర్ డాక్టర్ రామేశ్వర్ రెడ్డి గారు కళాశాలలో జరుగుతున్న పరిపాలనా పురోగతిని వివరించారు. ఈ సంవత్సరం అకాడమిక్ ఆడిట్‌లో కళాశాల ఎ గ్రేడ్ సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, ఇందుకు కృషి చేసిన ఐక్యూఎస్సి కోఆర్డినేటర్ మరియు సిబ్బందిని అభినందించారు. ఇదే సందర్భంలో కళాశాల అధ్యాపకులు శ్రీ రాధా రామ్ గారు మాట్లాడుతూ, కళాశాలలో ఉన్న అనేక వసతులు ఇతర ఎక్కడా లభించనివని, ఇలాంటి సమగ్ర సదుపాయాలు మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉండటం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ విలువైన అవకాశాలను విద్యార్థులు పూర్తిగా వినియోగించుకుని తమ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగాలు చేయగా, సీనియర్ విద్యార్థులు జూనియర్లకు మార్గదర్శక సూచనలు అందించారు. కల్చరల్ కోఆర్డినేటర్ శ్రీమతి అనురాధ లక్ష్మి గారు మాట్లాడుతూ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఉమెన్స్ డే సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం అనంతరం విందు భోజనం ఏర్పాటు చేసి, మధ్యాహ్నం ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు. చివరిగా, ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెత్త రహిత నంద్యాల లక్ష్యంగా అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 25:- నంద్యాల జిల్లాను చెత్త రహితంగా మార్చేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై మున్సిపల్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణపై కేంద్ర స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు పర్యటించనున్నాయని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని మున్సిపాలిటీలలో పర్యవేక్షణ ప్రారంభమైందని, ఈనెల 27న మరిన్ని మున్సిపాలిటీలను సందర్శించనున్నట్లు చెప్పారు. నంద్యాల జిల్లాకు మే 25లోపు ఈ బృందాలు రానున్నందున ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ కాలువలు, ప్రజా మరుగుదొడ్లు, పార్కులు, క్రీడా మైదానాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని చెప్పారు. గతంలో నంద్యాల మున్సిపాలిటీ జాతీయ స్థాయిలో 665వ ర్యాంక్ సాధించిందని, ఈసారి మరింత మెరుగైన స్థానం సాధించేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్




సూచించారు. రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ర్యాంక్ సాధించి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్వర్ణఆంధ్ర--స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి నెల మూడవ శనివారం ప్రత్యేక థీమ్‌తో పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతతో పాటు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఇంటింటి చెత్తను రోడ్లు, కాలువల్లో వేయకుండా, చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు తడి, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలని ప్రజలకు సూచించారు. డంపర్ బిన్స్ చుట్టూ చెత్త వేయడం వల్ల పర్యావరణానికి, మూగజీవులకు హాని కలుగుతుందని హెచ్చరించారు. ప్రతి మున్సిపాలిటీలో పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లోనే పారవేయాలని సూచించారు. జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, ప్లాస్టిక్ కవర్లు మూగజీవాల ఆరోగ్యానికి తీవ్రమైన హానికరమని వివరించారు. హోటళ్లకు వెళ్లేటప్పుడు స్టీల్ క్యారియర్లు తీసుకెళ్లి ఆహారం తెచ్చుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల పట్టణంలోని బ్రిడ్జిల వద్ద చెత్త కాలువల్లో పడకుండా రక్షణ చర్యలు చేపట్టి, మెష్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాటిపై అవగాహన కల్పించే నినాదాలు రాసి, పూల మొక్కలు నాటడం ద్వారా ఆ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నంద్యాల పట్టణం మెరుగైన ర్యాంక్ సాధించడం లక్ష్యంగా ఇప్పటి నుంచే అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు చేరువ కాని విదేశీ విశ్వవిద్యాలయాలు అవసరమా ?

### డా. ముచ్చుకోట.సురేష్ బాబు,

ప్రపంచం గర్వించతగ్గ విశ్వవిద్యాలయాలు మన తెలుగు రాష్ట్రాలలో ఉన్న వాటిని నిధులు నియామకాలు చేపట్టకుండా బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో బోధన లేకుండా, ప్రమాణాలు లేకుండా విలువలు లేకుండా నిర్వీర్యమైన సమాజాన్ని ఎందుకు పనికిరాని యువతని తయారు చేస్తున్నారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐదు విశ్వవిద్యాలయాలు జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2023 ప్రకారం భారతదేశంలో క్యాంపస్‌లను స్థాపించడానికి సిద్ధమవుతున్నందున, భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు జరుగుతోంది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్, విక్టోరియా యూనివర్సిటీ, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, ఇస్టిటుటో యూరోపియో డి డిజైన్ (ఇటలీ) 2026- 2027 మధ్య కార్యకలాపాలను ప్రారంభించనున్నారు, యూజీసీ ఆమోదం పొందిన మొదటి విదేశీ విశ్వవిద్యాలయంగా 2025 ఆగస్టులో గురుగ్రామ్ క్యాంపస్‌ను ప్రరంభించింది. అలాగే హైదరాబాదులో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ఈ ఏడాది జూన్ నుంచి తన కార్యక్రమాలను విస్తృత పరుస్తోంది. ఈ విదేశీ క్యాంపస్‌లు భారతదేశ విద్యా రంగాన్ని మెరుగుపరుస్తాయా లేదా దాని ఉన్నత విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తాయా అని మేధావుల్లో చర్చకు దారితీసింది. భారతీయ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల రాక గణనీయమైన ప్రయోజనాలను హామీ ఇస్తుంది. అగ్రశ్రేణి సంస్థలు అధిక-నాణ్యత గల పాఠ్యాంశాలు, ప్రపంచ బోధనా పద్ధతులు, పరిశోధన అవకాశాలను అందించగలవు, భారతదేశంలో ప్రపంచ స్థాయి ఉన్నత




విద్యాసంస్థల కొరతను పరిష్కరిస్తాయి, ప్రస్తుతం ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత సంస్థలు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్నాయి. విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కంటే తక్కువ ఖర్చుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డిగ్రీలను పొందగలుగుతారు, ఆర్థిక భారాన్ని తగ్గిస్తారు, 2022లో 650,000 మంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదువుతున్నందున ?1.3 లక్షల కోట్ల వార్షిక ప్రవాహాన్ని నివారిస్తారు. ఈ క్యాంపస్‌లు 2022లో దాదాపు 1 మిలియన్ భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నందున మేధో వలస కూడా అరికట్టగలవు. 2024 నాటికి ౹80 బిలియన్లకు చేరుకుంటాయని అంచనా వేయబడిన ఆర్థిక వనరులను నిలుపుకోగలవు. ఐఐటి ఢిల్లీ క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం వంటి సహకార కార్యక్రమాలు ఆవిష్కరణను ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు, గుజరాత్‌లోని జీఐఎఫ్టి సిటీ వంటి కేంద్రాలు పన్ను మినహాయింపులు అందిస్తూ డీకిన్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అధ్యాపకులు, పరిశ్రమ-సమలేఖన కార్యక్రమాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా ఉపాధిని పెంచుతాయి. "ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ప్రపంచ స్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకు ఇది గేమ్-ఛేంజర్. అయితే, విద్య పరిరక్షణ నేతలు, విమర్శకులు సంభావ్య ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు ?10,000--?50,000తో పోలిస్తే సంవత్సరానికి ?10 లక్షల నుంచి ?50 లక్షల వరకు అంచనా వేయబడిన అధిక ట్యూషన్ ఫీజులు సంపన్న విద్యార్థులకు ప్రాప్యతను పరిమితం చేస్తాయి, ప్రాథమిక ఉన్నత విద్యను పొందేందుకు చాలా మంది కష్టపడుతున్న దేశంలో అసమానతలను తీవ్రతరం చేస్తాయి. స్కాలర్‌షిప్‌లు, నిశ్చయాత్మక చర్యలు లేకుండా, వరుసగా 25.9%, 21.2% నమోదు రేట్లు కలిగిన షెడ్యూల్డ్ కులాలు, తెగలు వంటి అట్టడుగు వర్గాలు ఉన్నత విద్యకు దూరం అవుతారు. వాణిజ్యీకరణ గురించి కూడా ఆందోళనలు ఉన్నాయి. వీసా పరిమితుల కారణంగా యూకే ఆస్ట్రేలియా వంటి దేశాలలో తగ్గుతున్న నమోదులను ఎదుర్కొంటున్న అనేక విదేశీ విశ్వవిద్యాలయాలు, వ్యాపారం, స్టెమ్ వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాలపై దృష్టి సారించి, విద్యా నైపుణ్యం కంటే లాభానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రమాదం ఏమిటంటే విద్య ప్రజా ప్రయోజనం కాకుండా ఒక వస్తువుగా మారుతుంది. ప్రభుత్వ సంస్థలు కూడా ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి, విదేశీ క్యాంపస్‌లలో మెరుగైన జీతం ద్వారా అగ్రశ్రేణి అధ్యాపకులు ఆకర్షించబడవచ్చు, కొరతను పెంచుతాయి. విదేశీ విశ్వవిద్యాలయాల బ్రాండ్ విలువ తో పోటీ పడటానికి భారతీయ ఉన్నత సంస్థలు ఇబ్బంది పడవచ్చు, సమాన విద్యావకాశాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. విక్టోరియా విశ్వవిద్యాలయం వంటి అనేక కొత్త విశ్వవిద్యాలయాలు ప్రపంచవ్యాప్తంగా అగ్రస్థానంలో లేవు, ప్రతిష్టాత్మకమైన ఐఐటీ వంటి భారతీయ సంస్థలను అధిగమించగల సామర్థ్యంపై సందేహాలను లేవనెత్తుతున్నాయి. భారతదేశంలో విదేశీ క్యాంపస్‌లకు ప్రాధాన్యత విదేశాలలో, ముఖ్యంగా ఇతర దేశాల కంటే భారతదేశం నుండి ఎక్కువ మంది అంతర్జాతీయ విద్యార్థులను కలిగి ఉన్న అమెరికాలో పెరుగుతున్న అనిశ్చితులతో సమానంగా ఉంది. ట్రంప్ పరిపాలన ఇటీవల విధాన మార్పులు, విద్యార్థుల వీసా నియామకాలపై విరామం అలాగే సోషల్ మీడియా పరిశీలన పెరగడం తో సహా, విద్యార్థులు గందరగోళంలో ఉన్నాయి. ఇప్పటి పరిస్థితి భారతీయ విద్యార్థులకు భయానకంగా ఒత్తిడితో కూడుకున్నది, వీసా ఆలస్యం స్కాలర్‌షిప్‌లు లేకపోవడం, గందరగోళ విద్యా ప్రణాళికలను అనిశ్చితిని హైలైట్ చేస్తుంది. విదేశాలలో ఈ సవాళ్లు భారతదేశంలోని విదేశీ క్యాంపస్‌లు దేశీయంగా ప్రతిభను అలాగే వనరులను నిలుపుకునే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. అయితే, భారతదేశంలో 40 మిలియన్ల ఉన్నత విద్య విద్యార్థులు కొంత భాగాన్ని మాత్రమే అందించే వాటి పరిమితి స్థాయి వాటి ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల విజయం వ్యూహాత్మక నియంత్రణపై ఆధారపడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. నష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వం అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అమలు చేయాలి, పెరిగిన నిధులతో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలి, ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యా అంతరాలను పరిష్కరించడం కూడా చాలా కీలకం. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశం అంతర్గతంగా ముప్పు కాదు కానీ జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరం. "సరైన విధానాలతో, ఇది భారతీయ ఉన్నత విద్యను ప్రపంచ కేంద్రంగా మార్చగలదు." భారతదేశం ఈ విద్యాపరమైన కూడలిలో ఉన్నందున, రాబోయే సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి

## వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్, డీజల్ ను సరఫరా చేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25: వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా పెట్రోల్, డీజల్ ను సరఫరా చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పెట్రోల్ బంక్ ల యాజమాన్యాలను ఆదేశించారు. శనివారం నగరంలోని సూర్యదేవాలయం పక్కన ఉన్న హెచ్పీ పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తాలోని నయారా పెట్రోల్ బంక్ ను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పెట్రోల్ బంక్ లో సరైన నిల్వలు ఉండే విధంగా చూ సుకోవాలని , వినియోగదారులకు ఇబ్బంది లేకుండా పెట్రోల్,డీజల్ సరఫరా చేయాలని యాజమాన్యాలను ఆదేశించారు. ఎలాంటి అక్రమాలు జరగకూడదని జేసీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జేసీ వాహనదారులతో మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ అవసరానికి తగినంత నిల్వ ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ రాజా రఘువీర్ పాల్గొన్నారు.

## ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25: స్వయం సహాయక సంఘాల లోని ప్రతి మహిళా ఒక పారిశ్రామికవేత్త కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు బిస్మిల్లా పొదుపు లక్ష్మి గ్రూప్, షాజహాన్ ఎస్ హెచ్ జి, శ్రీ మణికంఠ ఐక్య మహిళా సంఘం, గాంధీ పొదుపు లక్ష్మి గ్రూప్ మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 100 మంది మహిళలలో ఉత్తమ పారిశ్రామికవేత్తలుగా ఎంపికయిన సందర్భంగా వీరంతా జిల్లా కలెక్టర్ ను కలిశారు. వారి వ్యాపారాలను మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ క్యాంపస్‌లో నాలుగు రోజుల రెసిడెన్షియల్ శిక్షణను ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి ఎంతగానో ప్రోత్సహిస్తోందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్త కావాలని కలెక్టర్ వారిని ఉత్తేజపరిచారు. ఆయా సంఘాల మహిళలు చేస్తున్న వ్యాపారాలు, టర్నోవర్ లాభం తదితర విషయాలను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. స్వయం ఉపాధితో ఆర్థిక సాధికారత సాధించి సమాజంలో ప్రముఖులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల కొరకు ఉచిత న్యాయ సేవలు



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి గారైన బి. లీలా వెంకట శేషాద్రి 25-04-2026 శనివారం నాడు బి.క్యాంపు నందు గల జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ ను సందర్శించి అందు గల మాజీ సైనికుల సమస్యల గురించి చర్చించారు. జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం నందు మాజీ సైనికుల కొరకు నల్సా వీర్ పరివార్ సహాయత యోజన 2025 పథకం లో భాగంగా లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . జడ్జి మాట్లడుతూ ఈ క్లినిక్ నందు న్యాయ వాది మరియు ప్యారా లీగల్ వాలంటీర్ లు ఉంటారని వీరు మాజీ సైనికుల కు చట్టభద్ధ మైన సమస్య లు ఉంటే వాటికీ ఉచితంగా న్యాయాన్ని అందించి వారి సమస్య లను పరిష్కరిస్తారని తెలిపారు. మాజీ సైనికులు అందరు ఉచిత న్యాయ సహాయానికి అర్హులని తెలిపారు. మాజీ సైనికులు వారి కుటుంబ సభ్యులు వారి చట్టాపరమైన సమస్యల పరిష్కారం కోసం లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 15100 కు ఫోన్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సదస్సు లో కర్నూలు జిల్లా ఇంచార్జి సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ మహేంద్రమ్మ , ప్యారా లీగల్ వాలంటీర్ మధు సుధన్,మాజీ సైనిక ఉద్యోగుల అధ్యక్షులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 27వ తేదీన ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25:- ఈ నెల 27వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.


### అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు

అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## నంద్యాలలో ఇంధన సరఫరాపై కలెక్టర్, ఎస్పీ సమీక్ష

నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 24:- జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో, గత రెండు రోజులుగా జిల్లాలో ఏర్పడిన పెట్రోల్, డీజిల్ సరఫరా అంతరాయంపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఇంధన కొరత సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధతో తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులతో పాటు పెట్రోల్ బంక్ యజమానులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో ఇంధన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా జరగడం లేదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం 199 పెట్రోల్ బంకులు ఉన్నాయని తెలియజేస్తూ, జిల్లాకు అవసరమైన ఇంధన నిల్వలను సమకూర్చేందుకు ఉన్నతాధికారులతో సమన్వయం కొనసాగిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడా పెట్రోల్ లేదా డీజిల్ కొరత లేకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు కొనసాగుతున్న నేపథ్యంలో సుమారు 40 శాతం పనులు ఇంకా మిగిలి ఉన్నాయని, రైతులు మరియు వ్యవసాయ యంత్రాలకు అవసరమైన డీజిల్ సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా ఆదేశించారు. ఇంధనాన్ని నిల్వ ఉంచి బ్లాక్ మార్కెటింగ్ చేయడం, లేదా సాధారణ వినియోగదారులకు ఇవ్వకుండా ఇతర అవసరాలకు మళ్లించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెట్రోల్ బంక్ యజమానులకు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల వద్ద ఎటువంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారులు రవిబాబు, హెచ్పీసీఎల్ , బీపీసీఎల్ , ఐఓసీఎల్ మరియు నయారా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సెన్సస్ అవగాహనకు నంద్యాలలో 5 కే రన్



నంద్యాల, మహి న్యూస్, ఏప్రిల్ 25:- జనాభా గణనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో ఆదివారం ఉదయం 7:30 గంటలకు నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో సెన్సస్ ఔట్‌రీచ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న 5ఖ రన్ కార్యక్రమానికి సంబంధించిన టీ-షర్ట్‌లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియ ప్రాముఖ్యతను ప్రజలకు చేరవేసేందుకు ఈ కార్యక్రమం ముఖ్య వేదికగా నిలుస్తుందని చెప్పారు. ఆదివారం ఉదయం 7:30 గంటలకు నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు 5 కే రన్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ బృందాలతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇది ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమమని, ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేశారు. ఈ టీ-షర్ట్ ఆవిష్కరణలో డిఆర్ఓ రామునాయక్, మునిసిపల్ కమీషనర్ శేషన్న, ఆర్డీఓ విశ్వనాథ్, కలెక్టరేట్ ఏఓ శుభాకర్ తదితరులు పాల్గొన్నారు

## కిశోర బాలబాలికల సమగ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : కిశోర బాలబాలికల సమగ్ర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు, నంద్యాల, అనంతపురం, పుట్టపర్తి జిల్లాలకు చెందిన సి.డి.పి.ఓలు, కోఆర్డినేటర్ ల తో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం 2026 వేసవి సెలవుల కార్యక్రమాలు అన్న అంశంపై ప్రాంతీయ వర్క్‌షాప్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కిశోర బాలబాలికల సమగ్ర అభివృద్ధి -- మనందరి బాధ్యత అన్నారు.కిశోర బాలబాలికల హక్కులు, సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి బాలికకు అనీమియా పరీక్షలు నిర్వహించడం, ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం, అవసరమైన వైద్య సేవలను అందించడం ముఖ్యమని సూచించారు. కర్నూలు జిల్లాలో ముఖ్యంగా తల్లిదండ్రులు వలస వెళ్లడం వల్ల విద్యార్థుల చదువు ఆగిపోతూ ఉన్నదన్నారు. ఈ పరిస్థితిని నివారించడానికి 70 సీజనల్ హాస్టల్స్ పెట్టి దాదాపు నాలుగు వేల మందిని అందులో చేర్చుకొని, వారి చదువు ఆగిపోకుండా చూశామని తెలిపారు. జిల్లాలో పదివేల మంది విద్యార్థులు డ్రాపవుట్స్ గా ఉంటే, 7000 మందిని తిరిగి పాఠశాలలలో చేర్పించామని తెలిపారు. జిల్లాలో నిరక్షరాస్యత, ఇతర కారణాల వల్ల బాల్య వివాహాలు జరగడం తద్వారా టీనేజ్ ప్రెగ్నెన్సీలు జరుగుతున్నాయన్నారు. వీటిని అరికట్టడానికి చాలా ప్రయత్నాలు చేస్తూ ఉన్నామని తెలిపారు.గ్రామ పోలీస్ , గ్రామ పెద్దల, అధికారుల సహకారంతో బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కళాజాత బృందాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లలకు గుడ్, బాడ్ టచ్ పై, రుతుక్రమంపై పూర్తి అవగాహన ఆడపిల్లలకు కలిగించాలని తెలిపారు. అందరికీ సెక్స్ ఎడ్యుకేషన్ పై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గర్భవతులు లైంగిక ఆరోగ్య పరిరక్షణ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అంతకు ముందు సమావేశంలో భాగంగా ప్రతి జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన కార్యక్రమాలు మరియు ఎదురైన సమస్యలను అధికారులు పంచుకొని పరస్పర అవగాహన పెంపొందించుకున్నారు. ముఖ్యంగా చదువు మానేసిన బాలికలను తిరిగి విద్యలో చేర్పించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, విద్య ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి చర్యలు ప్రశంసనీయమని తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాల పిల్లలను గుర్తించి, వారి విద్య ఆగిపోకుండా చర్యలు తీసుకోవడం, డ్రాప్‌అవుట్స్‌ను తగ్గించడం, పదవ తరగతి పరీక్షలకు ప్రోత్సహించడం, వృత్తి ఆధారిత కోర్సుల్లో చేర్పించి నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అధికారులు వివరించారు.అదనంగా, వైద్య శాఖ ఆధ్వర్యంలో లైంగిక విద్య , యవ్వన దశలో వచ్చే శారీరక-మానసిక మార్పులు, టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే ప్రమాదాలు, బాల్య వివాహాల దుష్పరిణామాలు వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే బాలబాలికలకు సైకాలజికల్ కౌన్సిలింగ్ అవసరం, సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై కూడా చర్చించారు. కిశోర దశలో ఉన్న బాలబాలికల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, వారి భవిష్యత్తు బలోపేతానికి సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఉన్నది అని నిశ్చయించుకున్నారు .ఈ సమావేశానికి రీజనల్ జాయింట్ డైరెక్టర్ రోహిణి యునెసెఫ్ కౌన్సిలర్లు మురళీకృష్ణ , మేరీ జోన్స్ , మహిళా పోలీస్ డిఎస్పీ మహేంద్ర , డాక్టర్ మల్లికార్జున, ఐసిడిఎస్ పిడిలు కర్నూలు విజయ , నంద్యాల లీలావతి , అనంతపురం శశికళ , నాలుగు జిల్లాల సిడిపిఓలు, కోఆర్డినేటర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

### ప్రజలు ఆందోళన చెందవద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25: జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై కొరత లేదని, అవసరానికి తగినంత నిల్వ ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దు అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో పెట్రోల్, డీజిల్ సరఫరా అంశాలపై జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మొత్తం 166 పెట్రోల్ బంకులు పనిచేస్తుండగా, అవి బిపిసిఎల్, హెచ్‌పి, ఐఓసీఎల్, జియో, నయారా వంటి ప్రధాన కంపెనీలకు చెందినవని చెప్పారు. జిల్లాలో రోజువారీగా సగటున 2,36,000 లీటర్ల పెట్రోల్ వినియోగం జరుగుతుండగా, ప్రస్తుతం జిల్లాలో 7 లక్షల లీటర్ల పెట్రోల్ నిల్వ ఉందని తెలిపారు. అదనంగా ట్రాన్సిట్‌లో 6,39,000 లీటర్లు ఉండటంతో మొత్తం కలిపి 13,19,439 లీటర్ల పెట్రోల్ అందుబాటులో ఉందని వెల్లడించారు. ఈ నిల్వలతో 6 నుంచి 7 రోజుల వరకు సరఫరా కొనసాగించగలమని స్పష్టం చేశారు. డీజిల్ విషయంలో కూడా ఎటువంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రోజుకు సగటున 3,16,848 లీటర్ల డీజిల్ సరఫరా జరుగుతుండగా, ప్రస్తుతం 5,65,000 లీటర్ల డీజిల్ నిల్వ మరియు ట్రాన్సిట్‌లో 5,06,564 లీటర్లు ఉన్నాయని చెప్పారు. మొత్తం కలిపి 11 లక్షల లీటర్ల డీజిల్ అందుబాటులో ఉండటంతో సుమారు 4 రోజుల సరఫరా నిరంతరంగా కొనసాగుతుంది అని తెలిపారు. అయితే, ప్రజలు భయంతో అధికంగా పెట్రోల్, డీజిల్‌ను క్యాన్లు, డబ్బాలు, బ్యారెల్స్‌లో నిల్వ చేసుకోవడం వల్ల జిల్లాలోని 166 బంకుల్లో 32 బంకులు తాత్కాలికంగా డ్రై అవుట్ అయ్యాయని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా నిలిచిపోతుందని, ధరలు పెరుగుతాయని ప్రచారం జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. కానీ వాస్తవానికి ఎక్కడా ధరలు పెరగలేదు, సాధారణ ధరలకే సరఫరా జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం పెట్రోల్ ధర సుమారు రూ.109, డీజిల్ ధర రూ.97 వద్ద ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకోవద్దని, అపోహలు నమ్మకుండా సాధారణంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ విధంగా అధికంగా కొనుగోలు చేయడం వల్ల నిజంగా అవసరమైన వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ తగినంత ఉంది, ఎటువంటి కొరత లేదు. ప్రజలు భయపడవద్దు, అపోహలను నమ్మకూడదని అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పెట్రోల్, డీజల్ ను బ్లాక్ లో అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మహి న్యూస్, ఏప్రిల్ 25 : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా మౌలిక వసతులను అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు మెడికల్ కళాశాల మీటింగ్ హాల్ లో మెడికల్ కాలేజ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లకు సంబంధించిన వైద్య సేవలు, మౌలిక వసతుల కల్పన పై హెచ్ఓడి లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రిటికల్ కేర్ బ్లాక్ లో జరుగుతున్న ఆక్సిజన్ పైప్‌లైన్ నిర్మాణం, లిఫ్ట్ పనులు మే 31 వ తేది నాటికి పూర్తి చేసి, జూన్ మొదటి వారంలో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఏపిఎమ్ఎస్ఐడిసి ఎస్ఈ ని ఆదేశించారు. పాథాలజీ విభాగానికి సంబంధించి ఎాణా యంత్రం, ఇమ్యునోఫ్లోరోసెన్స్ మైక్రోస్కోప్ కొనుగోలుకు సంబంధించి ఫైల్ పంపాలని కలెక్టర్ కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విశ్రామ్ సదన్ పనుల ప్రారంభానికి సంబంధించిన భూమిపూజ పనులు వారం రోజులలో చేయాలని కలెక్టర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణ దత్తత కార్యక్రమాల కోసం ఒక బస్సు కావాలని మెడికల్ కాలేజీ వారు కోరడం జరిగిందని, దీనికి సంబంధించిన అంచనా వేసి వచ్చే వారం టెండర్ పిలవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. ఈఎన్టీ విభాగంలో ఒక ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ మాత్రమే ఉన్నారని, దీనివల్ల సదరం క్యాంపులు, ఓపీ మరియు ఓటీ నిర్వహించడం చాలా కష్టం అవుతున్న తరుణంలో ఒక అసోసియేట్ ప్రొఫెసర్‌కు ప్రమోషన్ ఇచ్చారని, అదే విధంగా కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చొరవ తీసుకొని ఒక రిటైర్డ్ ప్రొఫెసర్‌ను కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... క్లినికల్ లెక్చర్ గ్యాలరీ, ఐపీడీ బ్లాక్ పనులు పూర్తి చేయడానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ఎస్ఐడిసి ఎస్ఈ ని ఆదేశించారు. ఎక్కడా కూడా డాక్టర్లు లేరనే మాట రాకూడదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. 3 వ వార్డులో కిటికీలకు మెష్ లు లేకపోవడంతో కోతులు వస్తున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే మెష్‌లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపిఎమ్ఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. యూరాలజీ ఆపరేషన్ థియేటర్ (ఓటీ) ఆధునీకరణ పనులు పూర్తయ్యాయని, 'యురెట్రోస్కోప్స్' కావాలని అడిగారనీ, వాటికి సంబంధించిన కొటేషన్లు మరియు ఫైల్‌ను సిద్ధం చేసి పంపాలన్నారు. పిడియాట్రిక్ సర్జరీ కి కావాల్సిన సిస్టోస్కోప్స్ , లాపరోస్కోప్స్ ఇప్పటికే కొనుగోలు చేసి అందించామన్నారు. సీఎస్ఆర్ కింద 40 వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ మెషిన్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా ఏమైనా పరికరాలు కావాలంటే వివరాలు ఇవ్వాలని కలెక్టర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వాష్ రూమ్ ల మరమ్మతులు ఇప్పటికీ పూర్తి కాలేదని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. టాయిలెట్ల మరమ్మతులకు సంబంధించి ప్రతిరోజూ ఫోటోలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మానసిక వైద్యం, వ్యసన విముక్తి కు సంబంధించిన నియామక ప్రక్రియ మెరిట్ వివరాలను వారం రోజుల్లో అందచేసి నియామక ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జి జి హెచ్ ఏఓ ను ఆదేశించారు. మ్యాన్ హోల్ క్లీనింగ్ మిషన్ల కొనుగోలు కోసం 30 లక్షల రూపాయల ప్రతిపాదనలు సిద్ధం చేసి సి పి ఓ కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. డెర్మటాలజీ వార్డు కు సంబంధించి వెనుక ఉన్న భవనం కూడా సరి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద సేవలను మరింత పెంచాలని, లక్ష్య సాధనను 80 శాతానికి పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన పీజీ విద్యార్థులు వారికి డిపార్ట్మెంట్ పరంగా కావలసిన పరికరాలు, సదపాయాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. అనంతరం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మెడికల్ కళాశాల విద్యార్థినుల హాస్టళ్లను కలెక్టర్ తనిఖీ చేస్తూ, మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి హాస్టల్ ఎదురుగా ప్లాంటేషన్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. హాస్టల్ భవనాల మీద మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని హాస్టల్ లలో మున్సిపల్ వాటర్ కనెక్షన్ లేవని గమనించిన కలెక్టర్ వెంటనే మున్సిపల్ వాటర్ కనెక్షన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. చిట్టి నర్సమ్మ, జిజిహెచ్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం,ఏపీఎమ్మెస్ఐడిసిఎస్ఈ ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జలధార - జలహారతి కార్యక్రమంతో పూడికలో మగ్గిపోయిన తూర్పు వంకకు పునర్జీవం


నంద్యాల జిల్లా, మహి న్యూస్, ఏప్రిల్ 25 : నంద్యాల జిల్లా వ్యాప్తంగా నీటి వనరుల అభివృద్ధి, గ్రామీణ జీవనోపాధి బలోపేతం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశాల మేరకు చేపడుతున్న జలధార - జలహారతి కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల మార్పులకు నాంది పలుకుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో జరుగుతున్న ఫీడర్ కాలువ (తూర్పు వంక) పూడికతీత పనులు ఒక విజయవంతమైన ఉదాహరణగా నిలిచాయి.

### పురాతన వంకకు పునర్జీవం

సాంబవరం గ్రామానికి చెందిన ఈ "తూర్పు వంక" అనేది పూర్వీకుల కాలం నుండి ఉన్న సహజ జల మార్గం. గాజులపల్లి అంకిరెడ్డి చెరువునుండి ప్రారంభమై గంగవరం, మసీదుపురం పొలాల గుండా ప్రవహిస్తూ సాంబవరం గ్రామంలోని కానాల చెరువులో కలిసే ఈ వంక కాలక్రమేణా పూడికతో నిండిపోయి తన అసలు సామర్థ్యాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఈ కాలువను పునరుద్ధరించేందుకు సుమారు రు.2.94 లక్షల అంచనా వ్యయంతో పూడికతీత పనులు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సుమారు 5 కిలోమీటర్ల పొడవులో ఉన్న కాలువలో సాంబవరం గ్రామ పరిధిలో 1 కిలోమీటర్ మేర పనులు జరుగుతున్నాయి.

### ఉపాధి హామీతో జీవనోపాధి

ఈపనులు ఉపాధి హామీ పథకం కింద నిర్వహించ బడుతున్నాయి. గ్రామంలోని కూలీలకు రోజుకు రు. 304 వరకు వేతనం లభిస్తూ, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోంది. పనిలో పాల్గొంటున్న కూలీలు ఈ కార్యక్రమాన్ని జీవనోపాధికి మార్గంగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



### ప్రయోజనాల సమాహారం

కాలువలో నీటి ప్రవాహం సాఫీగా సాగుతుంది. పొలాలకు వరద ముప్పు తగ్గుతుంది. చెరువులు సమృద్ధిగా నిండుతాయి. భూగర్భ జలాల స్థాయి పెరుగుతుంది. గ్రామస్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

### అభివృద్ధికి దారి చూపుతున్న కార్యక్రమం

జలధార - జలహారతి కార్యక్రమం ద్వారా పాడైపోయిన సహజ జల వనరులకు పునర్జీవం లభిస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతూ, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. రాష్ట్రం ముఖ్యమంత్రి గారి దూరదృష్టి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారి సమర్థవంతమైన ప్రణాళికలతో ఈ కార్యక్రమం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోంది. సాంబవరం గ్రామంలోని ఈ ఫీడర్ కాలువ పునరుద్ధరణ ఒక సాధారణ పనిగా కాకుండా, గ్రామానికి జీవనాధారాన్ని పునర్నిర్మించిన గొప్ప ప్రయత్నంగా నిలిచింది.

### రైతుకు లభించిన లాభం - డేవిడ్ క్రిస్టోఫర్ బాబు

సాంబవరం గ్రామానికి చెందిన రైతు డేవిడ్ క్రిస్టోఫర్ బాబు ఈ పనుల వల్ల కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, "మునుపు వర్షాలు పడినప్పుడు కాలువ పూడికతో నిండిపోవడంతో నీరు పొలాల్లోకి చేరి నష్టాన్ని కలిగించేది. ఇప్పుడు గట్లు వేసి కాలువను శుభ్రం చేయడంతో నీరు నేరుగా చెరువులోకి వెళ్లేలా మారింది. దీంతో మా పొలాలు వరద ముప్పు నుండి రక్షితమయ్యాయి" అని తెలిపారు. ఈ పనులు ఆయనలాంటి రైతులకు కేవలం ఉపాధి మాత్రమే కాకుండా భవిష్యత్ వ్యవసాయ భద్రతను కూడా అందిస్తున్నాయి.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com

వై ఎస్ ఆర్ కడప జిల్లా

ఆదివారం - 26 - ఏప్రిల్ - 2026

## భారతీయ సాంస్కృతికి మూలాధారం మహాభారతం

### రాజంపేట టీడీపీ - పార్లమెంట్ అధ్యక్షులు ప్రసాద్ బాబు.



గాలివీడు:ఏప్రిల్25(మహి న్యూస్ ): భారతీయ సాంస్కృతికి మూలాధారం మహాభారతమని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం గాలివీడు మండలంలోని అరవీడు గ్రామం పాతపాలెం సమీపంలో నిర్వహిస్తున్న ద్వితీయ శ్రీ పంచమవేద మహాభారత యజ్ఞం కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మహాభారతంను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మం, న్యాయం, నీతి, కుటుంబ విలువలను ప్రతిబింబించే గొప్ప ఇతిహాసం మహాభారతమని అన్నారు. ధర్మం కోసం పోరాడిన పాండవుల ఆదర్శ మార్గం, అధర్మానికి ముగింపు పలికిన కురుక్షేత్ర యుద్ధ సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జరగబోయే బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



పులివెందుల మహి న్యూస్ ఏప్రిల్ 25: ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు 26వ తేదీన అనంతపురం లోని లలిత కళ పరిష త్తులో నిర్వహించనున్న బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైయస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. వరప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు.బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలు నిలిచిపోయాయని, ఉపాధి అవకాశాలు తగ్గాయ ని, విద్య, సంక్షేమ రంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆయన అన్నారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. ఎన్నికలకు ముందు బీసీలకు మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసింద న్నారు.బీసీ వర్గాల హక్కుల కోసం గళమెత్తే వేదికగా ఈ బీసీ గళం సభ నిలవనుందని ఆయన తెలిపారు . జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ నాయకు లు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభలో బీసీ వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి బిసి కార్యకర్త ఒక సైనికుడులా సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విచారణకు డిఎస్పి ముందు హాజరైన సజ్జల భార్గవ్ రెడ్డి



పులివెందుల మహి న్యూస్ ఏప్రిల్ 25: నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ లపై సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్ట్ లు పెట్టించారని ఆరోపణలతో 2024 వ సంవత్సరంలో సజ్జల భార్గవరెడ్డి, వర్ర రవీంద్ర రెడ్డి, అర్జున్ రెడ్డి లపై కేసు నమోదైన విషయం విధితమే. అప్పట్లో సజ్జల భార్గవ్ రెడ్డికి 41 నోటీసులు అందజేశారు. సోషల్ మీడియాలో పెట్టిన కేసుకు సంబంధించి శనివారం సజ్జల భార్గవ రెడ్డి పులివెందుల డి. ఎస్. పి ముందు విచారణకు హాజరయ్యారు. గత వైకాపా ప్రభుత్వంలో టిడిపి నాయకులు లక్ష్యంగా తాడేపల్లి ఐకాన్ బిల్డింగే కేంద్రంగా 130 మంది కన్వీనర్లతో పోస్టులు పెట్టించి నట్లు పోలీసులకు విద్యార్థులు అందాయి. చంద్రబాబు కుటుంబ సభ్యులతో పాటు వైఎస్ షర్మిల,వైఎస్ సునీత,వైఎస్ విజయమ్మలపై కూడా అసభ్యకరమైన పోస్టులు పెట్టించినట్లు పోలీసుల పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ మేరకు డీఎస్పీ కార్యాలయంలో సజ్జల భార్గవరెడ్డిని డీఎస్పీ మురళి నాయక్ సైబర్ క్రైమ్ పోలీసులు ఉదయం నుంచి సాయంకాలం వరకు విచారణ చేపట్టారు.

## మోహన్ రెడ్డి సత్కరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి




పులివెందుల మహి న్యూస్ ఏప్రిల్ 25: సిద్ధవటం మండలానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డి టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని మోహన్ రెడ్డి, పలువురు నాయకులు కలిశారు. దీంతో మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూపార్టీ కోసం కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, దానికి మోహన్ రెడ్డి ఎదుగుదలే నిదర్శనమని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవి వరకు ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి, కాడే శ్రీనివాసులు నాయుడు, దారపునేని దశరథ రామానాయుడు, జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, రామిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయ సిబ్బందికి విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమము




కడప, మహి న్యూస్ ఏప్రిల్ 25 : శనివారం డీపీఎంయూ ఆఫీస్ నందు మూడవ విడత చివరి రోజున పోరుమామిళ్ల, కలసపాడు, ఎస్ ఏ కె న్ , బి .కోడూరు, బి .మట్టం, బద్వేల్, ముద్దనూరు మండలాలు సంబంధించిన సిబ్బందికి చివరి రోజు శిక్షణా ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కడప జిల్లా జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రమణ్యం రావు మాట్లాడుతూ.. రాబోవు కరువు నివారణ కోసం ప్రకృతి వ్యవసాయం ద్వారా శిక్షణ పొందుతున్న ఐసిఆర్పి ల శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామన్నారు. ఇందులో ఎలీనినో వల్ల వచ్చే ప్రకృతి మార్పులకు అనుగుణంగా రైతులతో పంటలు సాగుచేయించి వారికీ సాగులో సలహాలు, సూచనాలు ఇస్తూ అండగా నిలవాలన్నారు. ముఖ్యం గా కరువును ఎదుర్కొందుకు పంటలు ప్లాన్ చేసుకొని సోయింగ్ చేయాలి అని సూచనలు ఇచ్చారు అలాగే జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి ఎస్ వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆఫ్ మున్, డ్రాఫ్ట్ ప్రూఫ్ మోడల్, పీఎండ్స్, మోడల్ వేయించాలన్నారు అలాగే జీవామృతం, ఘనజీవామృతం, కాషాయాలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విభాగంలో ఐసీఆర్పీలకు ఈ శిక్షణలో అన్ని విషయాలు తెలుసుకొని గ్రామాలలో చెప్పాలి అని చెప్పడం జరిగింది. అలాగే క్యాడర్ సొంత పొలాల స్టేటస్ అడిగి తీసుకోవడం జరిగినది. 365రోజులు భూమిని ఏవిధంగా పచ్చదనం తో కప్పి ఉంచాలి అని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో మంచి ఆరోగ్యం, ఆదాయం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్య కర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వైపి భరత్ కుమార్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# రామట్లపల్లిలో వైభవంగా రూపుదిద్దుకుంటున్న శ్రీకృష్ణ ఆలయం

### 2018లో శంకుస్థాపన రూ 1.80 కోట్ల వ్యయంతో 80% పనులు పూర్తి యువకుడు మేకల రామ్మోహన్ త్యాగం, భక్తుల ప్రశంసలు





పులివెందుల మహి న్యూస్ ఏప్రిల్ 25: పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం రామట్లపల్లి గ్రామంలో శ్రీకృష్ణ భగవానుడి ఆలయం వైభవంగా నిర్మాణమవుతోంది. 2018 నవంబర్ 18న శంకుస్థాపన జరిగిన ఈ ఆలయ నిర్మాణం ఎన్నో ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్పటికీ భక్తి శ్రద్ధలతో శరవేగంగా కొనసాగుతోంది. అంచనా వ్యయం రూ 1.80 కోట్లు కాగా, ప్రస్తుతం 80% నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అతి చిన్న వయసులోనే ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మా ణానికి పూనుకున్న యువకుడు మేకల రామ్మోహన్ కృషి సర్వత్రా ప్రశంసలు అందుకుంటున్నాడు. సొంత ఆస్తులు సైతం అమ్మి, ప్రజల సహకారం, దాతల విరాళాలతో శ్రీకృష్ణ దేవాలయాన్ని నిర్మిస్తు న్నారు. నిధుల కొరత, నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల వంటి ఎన్నో సమస్యలు ఎదురైనా పనులు ఆపలేదని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ తెలిపారు. “అంతా ఆ కృష్ణుడి దయ. భక్తుల సహకారంతోనే ఇది సాధ్యమైంది” అని ఆయన పేర్కొన్నారు.ఈ దేవాలయం రామట్లపల్లి గ్రామానికే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఆలయం పూర్తయితే ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక వైభవం తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణం పూర్తయిన అనంతరం ప్రతిష్ఠా మహోత్సవాన్ని అంగరంగ వైభ వంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భవిష్యత్తులో జన్మాష్టమి , ఉట్ల పండుగ, ఏకాదశి వేడుకలను ఘనంగా జరు పుతామని వెల్లడించారు.మిగిలిన 20% నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆలయ నిర్వాహకులు మేకల రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా దాతలు విరాళాలు అందించాల నుకుంటే “9704321311” ఈ నెంబర్ కి కాల్ చేసి సంప్రదించగలరని, రామ్మోహన్ తెలిపారు.

# జలధార కార్యక్రమాన్ని చక్కటి ప్రణాళికతో అమాలు చేయాలి..!

### మండల స్థాయి బృందాలు సమన్వయం తో ఉత్సాహం గా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



వై ఎస్ ఆర్ కడప, మహి న్యూస్ ఏప్రిల్ 25 : నీటి భద్రతా కార్యక్రమంలో రైతులు, సాగునీటి సంఘాల భాగస్వాములతో జలధార కార్యక్రమాల ప్రణాళికలను మరింత ప్రాధాన్యతతో పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి నోడల్ అధికారులు,మండల స్థాయి బృందాల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సభా భవన్ లో నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. ‘జలధార.. జల హారతి, నీటి భద్రత- అమలు ప్రణాళిక పై.. అన్ని మండలాల నోడల్ అధికారులు,ఎంపిడిఓ లు,ఇరిగేషన్,డ్వామా అధికారులు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం,నీటి వనరులు సంరక్షణ,సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించాలన్నారు.అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు,వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం,వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి



సారించాలన్నారు. మే 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు గ్రామాల వారీ గా వారి పరిధి లోని చెరువుల్లో వారి సొంత అవసరాలకు మట్టిని తోలుకోవచ్చని, కమర్షియల్ గా కాకుండా వారి సొంత అవసరాలకు మట్టిని తోలు కోవచ్చునని తెలియజేసారు. ఈ విషయంలో గ్రామస్థులు వాణిజ్య అవసరాలకు కాకుండా కేవలం వారి సొంత అవసరాలు అంటే.. పొలాలకు మట్టి తోలడం, ఇంటి నిర్మాణం కోసం, గ్రామంలో అభివృద్ధి అవసరాలకు, ఇంటి పరిసరాల పనుల కోసం చెరువుల నుండి ఉచితంగా మట్టిని తోలుకోవచ్చన్నారు. కాగా ఈ ప్రక్రియలో గ్రామస్థులు సొంత అవసరాల కోసం, వారి సొంత ఖర్చుతోనే ఇరిగేషన్ అధికారులు సూచించిన డీసిల్టేషన్ నిబంధనల మేరకు.. మట్టి లెవెల్స్ ప్రకారం తవ్వుకోవచ్చున్నారు. సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం,కాలువల పూడిక తీత,లాక్స్ మరమ్మతులు వంటి పనులు చేపట్టాలన్నారు.గ్రామాల్లో చెక్ డ్యాములు,రోడ్డు పక్కన ఉన్న కాల్వల డైవర్షన్ వంటి పనులు చేసి ఉంటే గుర్తించి.. క్లియర్ చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పనులను ప్రతిపాదించాలన్నారు.పనుల గుర్తింపు,పనుల నిర్వహణ కు సంబంధించి జేసీబీలు,ఇతర సాంకేతిక పరికరాల అవసరాల నివేదికలను ఇవ్వాలన్నారు. గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు,కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు,కాలువల అను సంధానం,భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం స్లూయిజ్ కాల్వల రిపేరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కాస్కెట్ ట్యాంక్ లు,తాత్కాలికంగా మళ్లింపు చేసిన కాలువలను గుర్తించి రిస్టోర్ చేయాలన్నారు. ఈ పనుల్లో ప్రజలు ముఖంగా మహిళా రైతులు,డ్వాక్రా మహిళలు భాగస్వామ్యంతో పనులను వేగవంతంగా, నాణ్యతగా చేపట్టాలన్నారు. జలవనరులు శాఖ,అటవీ శాఖ,పంచాయతీ రాజ్, వ్యవసాయ,పశు సంవర్ధక శాఖలు,డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించే దిశ గా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశం లో డ్వామా పీడి ఆదిశేషారెడ్డి, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్, గ్రౌండ్ వాటర్.డిడి మురళీధర్, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెండవ రోజు తో ముగిసిన ప్రకృతి వ్యవసాయ శిక్షణ




గాలివీడుఏప్రిల్ 25(మహి న్యూస్): గాలివీడు మండలంలో నిర్వహించిన రెండు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా రైతులు మరియు రైతు సేవా కేంద్రం (ఆర్ ఎస్ కే) సిబ్బంది బయో రిసోర్స్ సెంటర్ (బి ఆర్ సి)ను సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గౌతమీ మేడం రైతులకు మార్గనిర్దేశం చేస్తూ, అక్కడ అందుబాటులో ఉన్న ఘనజీవామృతం, ద్రవజీవామృతం మరియు వివిధ కషాయాల తయారీ విధానాలు, వాటి వినియోగంపై వివరించారు. ఈ జీవ ఆధారిత పదార్థాలు మట్టిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి, పంటలకు అవసరమైన పోషకాలను అందించడం, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం వంటి ప్రయోజనాలు కలిగిస్తాయని తెలిపారు. రైతులు ఈ బయో ఇన్పుట్స్‌ను తమ పొలాల్లో తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. అలాగే వరి పంటలో పి ఎం డి ఎస్ (ముందస్తు వర్షాకాల ఎండ విత్తన పద్ధతి)పై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చి విత్తనాలను వెదజల్లే విధానాన్ని ప్రదర్శించారు. ఈ విధానం ద్వారా మట్టిలో తేమను సమర్థవంతంగా వినియోగించుకోవడం, సమాన మొలకలు సాధించడం, తక్కువ వర్షపాతం ఉన్నా పంటను విజయవంతంగా సాగు చేయడం సాధ్యమవుతుందని వివరించారు. అదనంగా క్లాస్‌రూమ్ శిక్షణలో ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు, మట్టిలో జీవవైవిధ్యం పెంపకం, రసాయనాల వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి ఫార్మింగ్ ప్లాన్ తయారీపై చర్చించి గ్రామ స్థాయిలో సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు మరియు సిబ్బంది ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పి ఎం డి ఎస్ విధానం మరియు బయో ఇన్పుట్స్ వినియోగంపై సమగ్ర అవగాహన పొందారు.....

## మలేరియా రహిత సమాజమే తమ లక్ష్యం

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య




పులివెందుల /వేంపల్లె మహి న్యూస్ ఏప్రిల్ 25: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేంపల్లి పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. శనివారం సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కలిసి స్థానిక పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో మలేరియా నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, మలేరియా రహిత సమాజం సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది ఇచ్చిన ఇప్పుడు మనం సాధించగలం -- ఇప్పుడు మనం తప్పక సాధించాలి అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. మలేరియా పూర్తిగా నివారించదగిన వ్యాధి అని, అందుకు సమాజం మొత్తం భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిల్వ నీరు దోమల పెరుగుదలకు కారణమవుతుందని తెలిపారు. నీటి ట్యాంకులు, డబ్బాలపై గట్టి మూతలు ఉంచడం, డ్రైనేజీ కాలువల్లో నీరు నిల్వ కాకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయంలో దోమతెరలు తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. మలేరియా నిర్ధారణ రక్త పరీక్షలు మరియు చికిత్స అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ రెడ్డి కుమారి, సి.హెచ్.ఓలు బసవయ్య, ప్రియదర్శిని, శంకరమ్మ, ఫియాజ్, షకీర్‌తో పాటు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు..!

కడప, మహి న్యూస్ ఏప్రిల్ 25 : జిల్లాలో పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఆయిల్ కంపెనీ డిపోల నందు ప్రజల రోజువారీ అవసరాలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా.. ఆయిల్ కంపెనీ సేల్స్ అధికారులు, పౌర సరఫరా అధికారులు మరియు పెట్రోలియము డీలర్లతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని మొత్తం పెట్రోల్ బంకులలో (ఐఓసీ-65, బీపీసీఎల్-58, హెచ్పీసీఎల్-92, నయారా-14, రిలియన్స్ జియో-5) ఉన్నాయని తెలియజేశారు. ప్రైవేటు రంగ సంస్థలకు చెందిన బంకుల నందు పెట్రోలు/డీజిలు ధరలు పెరగడము వలన సదరు బంకుల్లో అధిక శాతం డీజిల్ విక్రయాలు తగ్గిపోయాయని, సదరు వినియోగదారులంతా ప్రభుత్వ రంగ సంస్థల బంకులకు వస్తున్నారన్నారు. దీంతో వినియోగం పెరగడంతో.. గతంలో కాంట్రాక్టర్లు, ఇతర బల్క్ వినియోగదారులు గతంలో నేరుగా ఆయిల్ కంపెనీ నుండి డీజిల్ కొనుగోలు చేసేవారు.. ప్రస్తుతం ధరలు



పెంచడము వలన ఇప్పుడు వారంతా ప్రభుత్వ రంగ డీలర్ల నుంచి డీజిల్ కొనుగోలు చేస్తున్నారన్నారు. పరిశ్రమల అవసరాలకు సరఫరా చేసే డీజిల్ ధర లీటరుకు రూ.152 వరకు చేరింది. దీంతో వీరు కూడా ప్రభుత్వ రంగ బంకుల్లోనే డీజిల్ కొంటున్నారు. పెట్రోలు కొరత లేదని కాని భయంతో వాహనదారులు అవసరానికి మించి కొనుగోలు చేస్తు న్నారు అధికశాతం మంది ఫుల్ ట్యాంక్ చేయిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనదారులు ఎవరూ ఇంధన కొరత వస్తుందని ఆందోళన చెందాల్సిన పనిలేదని,ఆందోళనతో అవసరానికి మించి కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అపోహలకు లోనుకాకుండా ప్రజలు ఎప్పట్లాగే తమ సాధారణ వినియోగాన్ని కొనసాగించాలని కోరారు. ఒకవేళ ఎక్కడైనా బంకుల్లో ఇంధనం తక్కువైతే వెంటనే అక్కడ నిల్వలు అందుబాటులోకి తెచ్చేలా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇందు కొరకు డీలర్లు కూడా టోల్ ఫ్రీ నెంబరు 1967 కు ఫోను చేసి నిల్వలు అయిపోయిన విషయము ప్రభుత్వ దృష్టి తీసుకొని రావచ్చునని తెలియజేశారు. డీలర్లు పెట్రోల్, డీజిల్ అనవసరంగా కొనుగోలు చేసి నిల్వలు దాచిపెట్టి, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో తేల్చి చెప్పారు. అలాగే కడప జిల్లాలో పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఆయిల్ కంపెనీ డిపోల నందు ప్రజల రోజువారీ అవసరాలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com